# Dr.R.Vivekanandagopal , Associate Professor Retirement Function

తేది:28. 02. 2019

ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళం శాఖ విభాగాధిపతి డా. ఆర్. వివేకానందగోపాల్ గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వర్సిటీ పరిపాలనా భవనంలోని సెనేటు హాలులో పదవీ విరమణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్ గారు మాట్లాడుతూ.... డా. ఆర్. వివేకానందగోపాల్ వర్సిటీకి చేసిన సేవలను కొనియాడారు. ఈయన పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని కోరారు.

అనంతరం వర్సిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. పెంచలయ్య, అన్ని శాఖల పీఠాధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు డా.ఆర్.వివేకానందగోపాల్ సేవలను కొనియాడారు. అనంతరం వర్సిటీ తరపున ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్, పీఠాధిపతులు, విభాగాధిపతులు శాలువాలు, పూలమాలలతో ఆయన్ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



